# కల్తీ కల్లుతో ప్రాణాలకు ప్రమాదం

- సిరి దినపత్రిక కథనానికి స్పందించిన ఎక్సైజ్ అధికారులు
- పచ్చని కాపురాల్లో విషంనింపుతున్న కల్తీకల్లు
- కష్టజీవుల నోటిలో విషం పోస్తున్నారా!
- కల్తీ కల్లు దుకాణాలపై ఎక్సైజ్ కొరడా!
- ఎక్సైజ్ దాడులతో బెంబేలెత్తుతున్న కల్లు మాఫియా!
- కల్తీ కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు


సిరి ఫోకస్

కష్టజీవులను కాటేస్తున్న కల్తీ కల్లు!

ఉమ్మడి జిల్లాలో పెట్రేగుతున్న మాఫియా



**పాపన్నపేట ఆగస్టు 18 (సిరి న్యూస్) :** కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ కల్లును అరికట్టడానికి మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. సోమవారం సిరి దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి ఈ చర్యలు తీసుకున్నారు. మెదక్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జి. శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు,సోమవారం పాపన్నపేట మండలంలోని గాజులగూడెం, కొత్తపల్లి, అన్నారం, అబ్లాపూర్, యూసుపే ట, కొడపాక, పొడిచెన్‌పల్లి, కూర్తివాడ, నర్సింగ్ గ్రామాల్లోని కల్లు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ సీఐ గోపాల్ మాట్లాడుతూ కల్లు దుకాణాలను శుభ్రంగా ఉంచుకోవాలని కల్లు డిపో యజమానులను ఆదేశించారు. కల్తీ కల్లు అమ్మినా, అక్రమ విక్రయాలు జరిపినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే రసాయనాలను కల్లులో కలిపి కల్తీ చేస్తున్న వారి సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సోమవారం నిర్వహించిన తనిఖీలలో పలు కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి, వాటిని రసాయన పరీక్షల కోసం మెదక్ ఎక్సైజ్ స్టేషన్‌లోని ల్యాబ్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై బాలయ్య, హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, ఎల్లయ్య, కానిస్టేబుల్స్ రాజు, హరీష్, నవీన్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి

- ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 18 (సిరి న్యూస్) :** ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు పలు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచనలు చేసారు.



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

## సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి
- అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 18 (సిరి న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జయంతోత్సవ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , డిఆర్ఓ పద్మజరాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, గౌడ సంఘము సభ్యులు నక్క నాగరాజు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, జంగాగౌడ్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం,వర్కింగ్ ప్రసిడేంట్, ప్రభుగౌడ్, జిల్లా గౌడ సంఘం వర్కింగి ప్రసిడేంట్,రాములు గౌడ్, గౌరవ అధ్యక్షులు,వీరేశం గౌడ్, జనరల్ సెక్రటరి, రమేశ్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం ప్రదాన కార్యదర్శి, ప్రభుగౌడ్, బి.సి సంఘం అధ్యక్షులు, నరేశ్ గౌడ, వినయ్ గాడ్, డాక్టర్ రాజు గౌడ్, మనోహర్ గౌడ్, మాజీ జడ్ పి.టి.సి.డాక్టర్ స్వామి గౌడ్, మల్లా గౌడ్, శ్రీనివాస్ గౌ, మాజీ జిల్లా పరిషత్ చేర్మన్, సురేందర్ గౌడ్ కుల సంఘ నాయకులు, మల్లికార్జున్ పాటిల్ బి.సి. సంఘం జిల్లా అధ్యక్షులు, రాజేశ్వర్ స్వామి, బి.సి సంఘం ప్రదాన కార్యదర్శి, కూన వేణుగోపాల్, యువజన సంఘాల అధ్యక్షులు, నామాల నాగేష్. రజక సంఘ అధ్యక్షులు, కోంక రాజేశ్వర్, వీరశైవ లింగాయత్ ప్రదాన కార్యదర్శి, గోకుల్ క్రిష్ణ పాల్గొన్నారు.

